# రంగులగది

## మరికొన్ని కథలు



కాశీభట్ల వేణుగోపాల్

# రంగులగది

మరికొన్ని కథలు

కాశీభట్ల వేణుగోపాల్

**RANGULA GADI** *(Anthology of Short Stories)*
by KASIBHATLA VENUGOPAL

First Edition : October 2007
Second Edition : May 2013

© Author

Cover Design :
**KASIBHATLA VENUGOPAL**

*Published by :*
**AKSHARAM PRACHURANALU**
87/1345-10, Nandyal Checkpost
Kurnool - 2
Cell : 95500 79473

*For Online Purchases & e Book*

Kinige *www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

**Rs : 80**

# అంకితం

భాషా షఫీ

దీపూ చింటూలకు

ఆప్యాయతాభిమానాలతో

**- వేణు**

# ముందుమాట

పుస్తకాలకు మామూలుగా గొప్ప రచయితలతోనో లేదా వేరే రంగంలోని ప్రముఖులతోనో ముందుమాట రాయిస్తారు. వేణయ్య వచ్చి కథల సంపుటానికి ముందుమాట రాయమని మమ్మల్నిద్దర్నీ అడిగినప్పుడు ఆశ్చర్యమేసినా తర్వాత ఆనందం కలిగింది. వీడు మా తమ్ముడు కాబట్టి గొప్పవాడూ అన్చెప్పలేం ... చాలామందికి వున్నట్టే వీడికీ బలహీనతలున్నాయి ... అయితే వాటిని ఒప్పుకునే నిజాయితీ వుంది.

వాడి రచనలు చాలామందికి అర్థం కానట్టే మాకూ కావు. అయితే పాత్రల సంభాషణలు చదువుతోంటే మాత్రం వాడు ఇంట్లో మాట్లాడినట్టే వుంటుంది... కోపమొచ్చినా ఆనందం కలిగినా పట్టలేడు... కోపంలో వాడు ఇంగ్లీషులో అరుస్తాడు. నాలుగక్షరాల బూతుపదాన్ని పదే పదే వాడతాడు. మరు నిముషం ఓ నవ్వు నవ్వేస్తాడు... పైన చెప్పినట్టుగానే వాడి రచనలు మా కర్థంకావు కనుక వాడి రచనలకంటే వాడి గురించి కొద్దిగా చెప్పి సెలవు తీసుకుంటాం ...

నిష్కల్మషుడు ... మనసులో ఏదీ దాచుకోడు ... సాంప్రదాయ వ్యతిరేకి అయినందున బంధువులు, ఆఖరికి కన్నతండ్రి కూడా, దూరం పెట్టారు వాడిని ... అయినా అవసానదశలో మా తండ్రిగార్కి వేణయ్యనే ఆశ్రయించాల్సిన స్థితి వచ్చింది. అపుడు వీడన్నమాట ఒకటే 'మీకు కన్నతండ్రిగా సేవచేయడం లేదు ... అసహాయుడైన ఓ పండు ముసలి వ్యక్తిగా మిమ్మల్ని గుర్తించి చేస్తున్నా' అన్నాడు.

మానవీయమైన ఆ మాట విన్నప్పుడు నిజంగా మేం గర్వించినాం. ఇక వాడి విద్య గురించి చెప్పటానికి మాకు చేతకాదు. దక్షిణాది భాషలూ, హిందీ, ఇంగ్లీషూ ... వచ్చు. కొన్నాళ్ళు ఫ్రెంచి పాఠాలు కూడా తీసుకున్నాడు. వీణా, వేణువు వాయించేవాడు. ఏం జరిగిందో తెలీదు ఓ అయిదేళ్ళుగా మానేశాడు. తన గాయాల గురించి మాత్రం ఎవ్వరితోటీ మాట్లాడడు .. వంటరిగా దుఃఖపడ్తాడు ... కొన్నేళ్ళ కిందట ఓ మధ్యాహ్నం తను రాసిన

కొన్ని వందల కాగితాల్ని గుట్టగా పోసి తగలబెట్టేసాడు... ఈ రోజుకీ కారణం చెప్పడు ... ‘అది నాకు మాత్రమే సంబంధించింది’ అంటాడంతే!

వాడెంత నిర్మలంగా వుంటాడంటే ‘అమ్మా మీగడ పెరుగూ అన్నం కలిపియ్యవే’ అని అడిగినంత సాదా సీదాగా జేబులో డబ్బు లేదు – విస్కీకి ఓ అయిదొందలియ్యి’ అనడుగుతాడు.

మా అమ్మకు వేణయ్య పెద్ద కవి కావాలని ఆశ వుండేది ... ఆ కోరికను కొద్దో గొప్పో వీడు నెరవేర్చాడనే మా నమ్మకం ... వీడి గొప్పతనాన్ని చూళ్లేకపోయినా మా ఇద్దర్కీ ఆ అదృష్టాన్ని మిగిల్చిపోయిందా మహా ఇల్లాలు. మా వేణయ్య. ఇంకా గొప్ప సాహితీకారుడు కావాలని, వాడికి ఆయురైశ్వర్యాలూ ప్రసాదించమని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ...

**– జయక్క, సావిత్రక్క**

# ఇదీ వరస ...


| | |
|---|---|
| రంగుల గది (పెద్ద కథ) | 7 |
| బొమ్మజెముళ్ళు | 67 |
| ఒక స్వప్నం కోసం | 78 |
| ఒక వికృతి లోంచి | 85 |
| సహజాతాలూ–సరిహద్దులూ | 96 |
| కావేరి | 87 |
| విడుదల - శిక్ష | 111 |
| గుర్రపు డెక్క | 116 |
| దిగంత గానం | 123 |
| చావూ పుట్టుకల మధ్య | 129 |
| మనసు వినని మాట | 137 |
| శిక్ష | 144 |
| రాళ్లెత్తిన కూలీ | 151 |
| అస్పష్ట చిత్రం | 166 |
| మా'రణ'రుణం | 175 |

# రంగుల గది

చినిగిపోయిన ఆకాశం సాయంత్రపు వీధుల్నిండా చెల్లాచెదురుగా పడుంది. వెలుగు నీడల ముక్కల్ని తొక్కుకుంటూ నలభై అయిదేళ్ళుగా తెలిసున్న అపరిచిత ప్రపంచాన్ని అలవోకగా తాకుతూ తప్పించుకుంటూ నడుస్తున్నాను.

నాకు తెలుసు ఇంకాసేపటికి ఈ వెలుగు మిగుల్ని కూడా చీకటి నాకేస్తుంది. నా బతుకులో నిస్తేజాన్నీ, నిర్వీర్యాన్నీ, హైన్యాన్నీ మింగేసే ప్రచండమైన వెలుగేదేనా వస్తే బావుణ్ణు. నా చుట్టూ వున్న మొత్తం ప్రపంచాన్ని తగలేసినా అంత వెలుగూ, వేడి పుట్టదు. నాకు తెలుసు.

పెదవుల మీద చిరునవ్వు మొలిచింది.

స్టేజీ మీదే కాదు.

మొహానికి రంగేసినప్పుడే కాదు.

ఏదో పాత్రని ఆవాహన చేసుకున్నప్పుడే కాదు.

ఒక నిర్వేదాన్ని పెనవేసుకుని ప్రతి చీకటి నొప్పికీ, ఆకటి చిచ్చుకీ, ఆవేదన కాటుకీ, దారిద్ర్యపు చేటుకీ ... అన్నిటికీ అన్నిటికీ అలవాటైపోయిన చిరునవ్వు!

ట్రౌజర్ జేబులో చేయిపెట్టి మూలలు చిరిగిపోయిన పర్స్ తీశా.

ఇంకా ఇరవై ఒకటో తారీఖే. జీతంరాళ్ళు రాటానికింకా పదిరోజులుంది. పర్స్‌లో మూడు పది కాయితాలూ, ఓ చినిగిన అయిదు నోటూ, రెండు రెళ్ళూ వున్నాయి. చిల్లర సంచీలో కొన్ని నాణేలున్నాయి. పర్లేదు, పర్లేదు. రాత్రి రంగును మార్చేయొచ్చు.

“నమస్కారం బాబూ.”

నిన్న పెన్షన్ కోసం కాయితాలు పెట్టుకున్నావిడ పేరు గుర్తు రావట్లే ... ఛాఁ ... ఫ్యామిలీ పెన్షన్ ... భర్త సర్వీస్‌లో వుండగానే పోయాడు. కంపాషనేట్ గ్రౌండ్స్

కింద అతని కూతురికి ఉజ్జోగం! భార్యకి పెన్షను. ఆఁ... ఆఁ... రూతమ్మ. పేరు గుర్తొచ్చింది. లేట్ గిద్దలూరు ఏసోబు భార్య.

"నమస్తే రూతమ్మగారూ. నిన్ననే గదా, కాగితాలన్నీ సబ్మిట్ చేశారు. అవుతుంది. పనౌతుంది చెప్పాను గదా. మీ తరఫున ఎవరేనా మగాళ్ళుంటే పంపించండి. అన్నీ మీతో మాట్లాడలేం కదా. అయినా, ప్రతిదానికీ మీరెక్కడ తిరుగ్గల్రు చెప్పండి. ఆడవాళ్ళైతిరి."

అయిదారు వేలైనా దక్కకపోతాయా అన్న ధీమా మనసులో. అవినీతి నా మొహమ్మీద మొలిచే చిరునవ్వంత మామూలైపోయింది.

నా బతుకులో ఆఖరికి అయిదుకూ పదికీ కూడా చేయి చాచే హైన్యం అలవాటుగా మారిపోయింది.

ఎప్పుడో నా జీవిత చరిత్ర మొదట్లో గిల్ట్ అనబడే భావం ఒకటుండేదేమో. లీలగా గుర్తు.

అప్పుడు ఆదిమ మానవుణ్ణి.

ఇప్పుడు సభ్య సామాజికుణ్ణి మరి.

నాగరికత బలిసిన వాడిని.

"కొంచెం త్వరగా అయ్యేట్టు చూడండి, బాబూ. ఆ డబ్బూ అదీ చేతికొచ్చి పాపకు ఉజ్జోగం వస్తే రెండు పూట్లా మీ పేరు చెప్పుకుని అన్నం తింటాం."

నేనో దేవుడినన్నట్లు నన్ను అతి గౌరవంగా చూసి దండం పెట్టి, ఆ దైన్య భారద్దేశం నా ముందునుంచీ కదలిపోయింది.

చేతిలో వున్న పర్స్‌లోకి మరోమాటు తొంగిచూసి దీర్ఘంగా నిట్టూర్చి జేబిలోకి పంపించేశా పర్స్‌ని. చేతిని అట్లాగే జేబులో వుంచుకుని పర్స్‌ని జేబీ చీకట్లో పట్టుకుని నడుస్తున్నా.

మోపెడ్ మీద లెనిన్ ఎదురొచ్చాడు.

"సాయంకాలం వచ్చెయ్. ఒంగోల్లో పోటీ వుందట. కొత్త నాటకం పట్టుకొచ్చాడు సూర్యారావు. వీలైతే భోజనం చేసొచ్చెయ్."

లెనిన్‌తో పాటు అతను రాసుకున్న వట్టివేరు పరిమళం కూడా నన్నొదిలి పోయింది.

లెనిన్ నిజంగా వ్లాదిమిర్ యూల్యనోవ్ ఇల్యిచ్ లాగానే అనిపిస్తాడు. నాలాంటి దగుల్బాజీలకి అర్థంకాని, అర్థం అసలు తెలుసుకోలేని పవిత్రతని కప్పుకుని తిరుగుతుంటాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1976**

* * *

Read other books by Kasibhatla Venugopal @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kasibhatla+Venugopal&id=369**